సమాజ సేవ చేయడం అభినందనీయం

బోథ్, నవంబర్ 11 : కన్న తల్లి పేరుపై సేవ చేయడం అభినందనీయమని బోథ్ ఎంపీడీవో రమేశ్ అన్నారు. సోమవారం బోథ్‌లో మాసల లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మాసం కిరణ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న వారికి కండ్ల అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో జీపన్ రెడ్డి, ఈవో అంజయ్య, దుర్గ కమిటీ అధ్యక్షుడు పాలిక్ రమేశ్, సొసైటీ సభ్యులు జాదవ్ కృష్ణ, మాసం అన్వేశ్, శ్రీధర్, ప్రవీణ్, ప్రసాద్, సాయికృష్ణ పాల్గొన్నారు.

పత్తి రైతులు నష్టపోకుండా చూస్తాం

ఎనుమాముల మార్కెట్లో పత్తి కొనుగోలును పరిశీలిస్తున్న వైర్మన్ బొడ్డు గంగారెడ్డి

బోథ్, నవంబర్ 11 : పత్తి సాగు చేస్తున్న రైతులెవరూ నష్టపోకుండా ఉండేలా ఆదిలాబాద్ జిల్లా వాస్తవ శీతోష్ణ స్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తెలిపారు. సోమవారం వరంగల్‌లోని ఎనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్న ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పత్తి రైతులు నష్టపోకుండా చూస్తామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, ఎనుమాముల మార్కెట్ కార్యదర్శి రామోజీ రాము ఉన్నారు.

జీవితంలో స్థిరపడేందుకు వృత్తి విద్య కోర్సులు

బ్యాంకులో విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న డీఏఈవో పరశురాం

ఖానాపూర్ టౌన్, నవంబర్ 11 : జీవితంలో త్వరగా స్థిరపడేందు వృత్తి విద్య కోర్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని జిల్లా మాధ్యమిక విద్యాధికారి పరశురాం అన్నారు. సోమవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్య విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. విద్యార్థులకు అగ్రికల్చర్, క్రాప్ ప్రొడక్షన్, ఆఫీస్ అసిస్టెంట్ షిప్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్య విద్యార్థులకు ప్రతి సంవత్సరం రెండు నెలలు ఆయా విభాగాల్లో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఇందులో విద్యార్థులు ప్రయోగాత్మకంగా బ్యాంకులు, మీ-సేవ, ఇంజినీరింగ్ వర్క్‌షాప్‌లు, అగ్రికల్చర్ ఫార్మ్స్‌లలో ఫీల్డ్ వర్క్‌ను నేర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ హమీద్, వృత్తి విద్యా అధ్యాపకులు నాగరాజు, రఘువీర్, బాపు, జాకబ్, సుభాష్ ఉన్నారు.

మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షుడికి సన్మానం

బోథ్, నవంబర్ 11 : బోథ్ మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడు మల్లెపూల శివారెడ్డిని సోమవారం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, మునేశ్వర్ సోమన్న, రమణయ్య, సురేందర్, వినోద్ పాల్గొన్నారు.

నూతన గోదాం నిర్మాణానికి శ్రీకారం

తాంసి, నవంబర్ 11: రైతుల సౌకర్యార్థం త్వరలో నూతన గోదాముల పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తాంసి పీఏసీఎస్ చైర్మన్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాంసి మండలంలోని గిరిగామ, భీంపూర్ మండలంలోని కరంజి, అర్లి(టీ) గ్రామాల్లో త్వరలో నూతన గోదాముల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, సీఈవో కేశవ్, డైరెక్టర్ చంద్రన్న, నర్సింహులు, రమేశ్ పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

సోన్, నవంబర్ 11 : సోన్, వెల్మబొప్పారం గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను మండల వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్ పరిశీలించారు. 15-20 రోజుల పంట వ్యవధిలో ఉండడం వల్ల కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించినట్లు పేర్కొన్నారు. దీని నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 60 ఎంఎల్ ఎకరానికి, బోప్రామిలిడ్ 20ఎంఎల్ ఒక ఎకరానికి లేదా నోవాల్యురన్ పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సారంగాపూర్, నవంబర్ 11 : బీరవెల్లి, ప్యారమూర్, తాండ్ర(జీ), కంకెట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌హాదీ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఏపీఎం మాధురి, నాయకులు మిర్ధ సాయన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

దిలావర్‌పూర్, నవంబర్ 11 : కాల్వ గ్రామానికి వలస వచ్చిన మత్స్యకారులు సోమవారం దిలావర్‌పూర్ తహసీల్దార్ స్వాతికి వినతిపత్రం అందజేశారు. 40 సంవత్సరాలుగా తము గ్రామంలో ఉంటున్నామని తమ జీవనోపాధిలో భాగంగా కాల్వ వాగులో చేపల వేటకు వెళ్లేవారమని గత కోద్ది రోజులుగా కొందరు తమను చేపలు పట్టనివ్వడం లేదని తహసీల్దార్‌కు వివరించారు.

అదుపుతప్పి ఆటో ట్రాలీ బోల్తా

ఎదులాపురం, నవంబర్ 11 : ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాల ఘాట్ రోడ్ సమీపంలో ఓ ట్రాలీ ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. కోడిగుడ్లు సరఫరా చేసి ట్రాలీ ఏజెన్సీ గ్రామాలకు వెళ్తుండగా ఖండాలఘాట్, పొత్తగూడ రహదారి మధ్యలో అదుపుతప్పి కిందపడినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన డ్రైవర్‌ను దవాఖానకు తరలించారు.

రిమ్స్‌లో గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు

ఎదులాపురం, నవంబర్ 11 : రిమ్స్ ఐపీ విభాగంలో గుర్తు తెలియని మృతదేహాన్ని సిబ్బంది గుర్తించారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాల మేరకు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన నీలయ్య(48)గా గుర్తించారు. అతనికి సంబంధించిన వారెవరు లేకపోవడంతో మృతదేహాన్ని మార్చురిలో భద్రపరిచారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే రిమ్స్ పోలీస్ ఔట్ పోస్టులో, టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఔట్ పోస్టు హెడ్‌కానిస్టేబుల్ భూమన్న తెలిపారు.

అటవీ క్షేత్రం పరిశీలన

విద్యార్థులకు సోలార్ నీటి గుంతలను చూపిస్తున్న అధికారులు

కడెం, నవంబర్ 11 : కడెం రేంజ్ పరిధిలోని పాండ్వాపూర్, గంగాపూర్, దత్తోజిపేట బీట్‌లను ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్‌సీఆర్ఐ) ములుగుకు చెందిన ఐదుగురు విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులకు స్థానిక అటవీ అధికారులు పలు విషయాలను వివరించారు. అటవీ జంతువుల కోసం ఏర్పాటు చేసిన గ్రాస్ ప్లాంట్‌ను పరిశీలించారు. వేసవికాలంలో వన్యప్రాణులు గ్రాసం (గడ్డి) కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంతో పాటు, సాసర్‌వెల్స్ ఏర్పాటు చేసి, నీటి గుంతలకు సోలార్ ద్వారా నీటిని అందిస్తూ అవి వన్యప్రాణులకు ఉపయోగపడేలా తీసుకునే చర్యల విషయమై విద్యార్థులకు వివరించారు. అలాగే అటవీ సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన వాచ్ టవర్ల ఉపయోగాలను వివరించారు. క్షేత్ర పర్యటనకు వచ్చిన విద్యార్థులకు వారి విద్యకు అవసరమైన అనేక విషయాలను వివరించినట్లు ఎఫ్ఎస్వో ప్రకాశ్, బీట్ అధికారి శంకర్ వివరించారు. కార్యక్రమంలో అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయ అభివృద్ధికి కృషి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్, నవంబర్ 11 : బజార్‌హత్నూర్ మండలంలోని కనకదుర్గ జలపాతం, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. సోమవారం కనకదుర్గ ఆలయం, జలపాతం వద్ద పర్యటించారు. దుర్గామాతను దర్శించుకున్నారు. కార్తీకమాసం పురస్కరించుకుని మంగళవారం నుంచి జరిగే జాతర పనులను ఆయన పర్యవేక్షించారు. నిత్యం జలపాతానికి వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు తెలుసుకొని అంతర్రాష్ట్ర రహదారి నుంచి రెండు కిలోమీటర్లు మేర రోడ్డు నిర్మాణం త్వరలోనే చేపడుతామని, ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ముందుగా గిర్నూర్ గ్రామంలో బస్‌షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలో పర్యటించి గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కానిదే రాజారాం, యువజన సంఘం అధ్యక్షుడు డబ్బుల చంద్రశేఖర్, నాయకులు చట్ల గజరాం, లక్ష్మణ్, సాయిచైతన్య, వినోద్, రమణ, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన కమిషనర్

మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న వైర్మన్ జోగు ప్రేమేందర్

ఎదులాపురం, నవంబర్ 11: ఇటీవల ఆదిలాబాద్ మున్సిపల్ ఆర్వోగా పని చేస్తున్న జాదవ్ కృష్ణను మున్సిపల్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతిని ప్రభుత్వం కల్పించింది. ఉద్యోగోన్నతి పొందిన కమిషనర్ జాదవ్ కృష్ణను సోమవారం మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. సన్మానించిన వారిలో ఆర్ఐ వెంకటేశ్ ఉన్నారు.

ట్రిపుల్ ఐటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

భైంసా, నవంబర్ 11 : బాసర ట్రిపుల్ ఐటీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న ఏబీవీపీ నాయకులపైన అకారణంగా దాడి చేసి గాయపరిచిన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, ట్రిపుల్ ఐటీ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీజేపీ ముథోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంతేగాకుండా ఇప్పటికే సాయికిరణ్ అనే విద్యార్థి గాయాలై నిజామాబాద్‌లో చికిత్స పొందుతున్నారన్నారు.

బీజేపీ కార్యకర్తపై చర్యలు తీసుకోవాలి

బీజేపీ కార్యకర్త ఫ్లెక్సీని దహనం చేస్తున్న మరాఠా కులస్తులు

బేల, నవంబర్ 11: బేలలోని శివాజీ చౌక్ వద్ద మరాఠా సమాజ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మరాఠా సమాజంపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర వణికి చెందిన బీజేపీ కార్యకర్త సుదీర్ సాడిల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఫ్లెక్సీని దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అతనిపై ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం సుదీర్ సాడిల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మరాఠా సంఘం నాయకులు రాందాస్, వామన్, విపిన్, శంకర్, రూప్‌రావ్, శుభం, దత్తా నిక్కం పాల్గొన్నారు.

క్రీడలతో మంచి భవిష్యత్

క్రీడలు ప్రారంభిస్తున్న అధికారులు

ఉట్నూర్, నవంబర్ 11: నేటి సమాజంలో క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని ఐటీడీఏ ఏపీవో పీటీజీ మెప్రం మనోహర్, ఏసీఎంవో జగన్ అన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని కుమ్రం భీం ప్రాంగణంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎస్ బాలుర అథ్లెటిక్స్, ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారిని ఈ నెల 17వ తేదీన ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి పార్థ సారథి, రమేశ్, ఉత్తమ్, హేమంత్, లక్ష్మణ్, జలపత్, సునంద్, దేవేందర్, రాకేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఉట్నూర్, నవంబర్ 11: మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అనంతరం కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 11: నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పని చేయుటకు వివిధ రకాల మొత్తం 52 పోస్టులకు ఔట్ సోర్సింగ్ పద్ధతిన నియమించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మల్ నందు ఇవ్వాలని కోరారు. దరఖాస్తులు nirmal.nic.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

గిరిజన కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం

ఎదులాపురం, నవంబర్ 11 : ఆదిలాబాద్‌లోని తెలంగాణ గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ఐజీడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఐజీడీఎస్ మేనేజర్ పల్లవి బండాకర్ ఆరోగ్యకరమైన ఆహారం కోసం పాటించాల్సిన చిట్కాలు తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ), నవంబర్, 11: నర్సాపూర్(జీ) తో పాటు గొల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో కిషన్ రావు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్తీక దీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

ఎదులాపురం, నవంబర్ 11 : ఆదిలాబాద్‌లోని డైట్ మైదానంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యం లోమంగళవారం నిర్వహించనున్న కార్తీక దీపోత్సవం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వేదపండితుడు పీ మేఘరాజ్ శర్మ తెలిపారు. సోమవారం డైట్ మైదానంలో కార్తీక దీపోత్సవం ఏర్పాట్లను సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖతితో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. మహిళలకు పూజ సామగ్రిని సమితి తరపున అందిస్తామన్నారు. అనంతరం సమితి సభ్యులు ఎస్పీ గౌష్ ఆలం, రెండవ బెటాలియన్ సూపరింటెండెంట్ నితిక పంత్, డీఎస్పీ జీవన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి మాధవ్, సీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్, సభ్యులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నిర్మల్ చైన్‌గేట్: మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 11 : నిర్మల్ కలెక్టరేట్‌లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారత తొలి విద్యాశాఖ మాజీమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్‌సింగ్, సీపీవో జీవరత్నం, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్, మెప్మా పీడీ సుభాష్, మైనార్టీ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖానాపూర్, నవంబర్ 11: ఖానాపూర్‌లోని ఎస్‌బీఐ ఎదురుగా, మైనార్టీ రెసిడెన్సీ పాఠశాలలో పలువురు నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, మాజీ వైస్ చైర్మన్ ఖలీల్, మాజీ ఎంపీపీ మొయిద్, దయానంద్, రాజగంగన్న, రమేశ్ పాల్గొన్నారు.

బోథ్, నవంబర్ 11: బోథ్‌లోని షాదీఖానాలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అఖిల్ అహ్మద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో అజాద్ సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం పలు పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అజార్, మీర్ ఇర్షద్ అలీ, అబ్రార్, షేక్ నాసర్ అహ్మద్, జావిద్, ఇమ్రాన్, జుబైర్, ముఫీజ్, హసీబ్, మున్సిఫ్, అబుద్, కౌసర్ పాల్గొన్నారు.

భైంసా, నవంబర్ 11: భైంసాలోని గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైనార్టీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ ఎంఏ జబ్బార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఫారూఖ్ హైమద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చదువుతోనే భవిష్యత్

సారంగాపూర్, నవంబర్ 11: చదువుతోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ అర్జుమంద్ అలీ అన్నారు. చించోలి(బీ) మైనార్టీ గురుకుల విద్యాలయంలో మాజీమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రకాశ్, ఉపాధ్యాయులు, కలాం గుణం సొసైటీ అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్యశిబిరంలో పరీక్ష తీరును పరిశీలిస్తున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్

ఎదులాపురం, నవంబర్ 11 : రిమ్స్ పాత దవాఖానలోని డైస్ కేంద్రంలో ఆర్‌బీఎస్‌కే, డైస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత గ్రహణ మొర్రి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హైదరాబాద్ ఏవీఆర్ దవాఖాన వైద్యుడు విజయ్‌కుమార్ 0-18 సంవత్సరాల వయసు పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. సర్జరీ కోసం అవసరమున్న వారిని రెఫర్ చేస్తామన్నారు. ఈ శిబిరాన్ని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, సూపరింటెండెంట్ అశోక్, డీఐవో వైసీ శ్రీనివాస్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డైస్ ఇన్‌చార్జి మెనేజర్ రాధిక, ఫీజియోథెరపిస్టు నాగార్జున, సైకియార్టిస్ డాక్టర్ ఆదిత్య పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో గిరిజన యూనివర్సిటీకి కృషి

మాట్లాడుతున్న నరేందర్ రెడ్డి

ఉట్నూర్, నవంబర్ 11: ఉట్నూర్ ఏజెన్సీలో గిరిజన యూనివర్సిటీకి కృషి చేస్తానని ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్, నిజామాబాద్ ఏరియాలో యూనివర్సిటీలు ఉన్నాయన్నారు. కాని ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ లేక గిరిజనులు చదువలేకపోతున్నారన్నారు. కావున వారి అభివృద్ధి కోసం యూనివర్సిటీ అవసరం ఉందన్నారు. అలాగే మూతపడిన డైట్ కళాశాలను పునరుద్ధరిస్తామన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని, ఔట్ సోర్సింగ్ లాంటి వారికి ఏజెన్సీల నుంచి కాక నేరుగా ట్రైజరీ నుంచి జీతాలు, హెల్త్ కార్డు అందజేత, లైబ్రరీల అభివృద్ధి అక్కడే మధ్యాహ్న భోజనం, కళాశాల యజమాన్యాలకు రీయింబర్స్‌మెంట్ అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.

సహస్ర దీపాలంకరణ

ఎదులాపురం, నవంబర్ 11: కార్తీక మాసం పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని మర్వాడీ ధర్మశాలలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సామూహిక సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. దీపాల ఆకృలతో శివలింగం, స్వస్తిక్, దీపాలంకరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ప్రవచనకర్త శ్రీకృష్ణానందచే ప్రవచనం కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యనిర్వాహణాధికారి భజరంగ్ లాల్ అగర్వాల్, రమేశ్, భక్తులు పాల్గొన్నారు.

విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం



భీంరావ్ దంపతులను సన్మానిస్తున్న జాన్సన్ నాయక్

ఉట్నూర్ రూరల్, నవంబర్ 11 : మండల కేంద్రంలోని ఐటీడీఏలోని ఇంజినీరింగ్ శాఖలో ఈఈగా విధులు నిర్వహించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన రాథోడ్ భీంరావ్‌ను సోమవారం బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, మాజీ జడ్పీటీసీ రాథోడ్ చారులత, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, నాయకులు కాటం రమేశ్, భరత్, రాజ్‌కుమార్, భూమన్న, కోల సత్తన్న, సోనేరావ్, రషీద్, ముజీబ్, అన్వేశ్, సాయి పాల్గొన్నారు.

వైద్యం పొందుతున్న విద్యార్థికి పరామర్శ

ఇంద్రవెల్లి, నవంబర్ 11: భీంనగర్‌కు చెందిన విద్యార్థి మసురే వీరేందర్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై హైదరాబాద్‌లోని వెల్‌నెస్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ దవాఖానకు వెళ్లి విద్యార్థి వీరేందర్‌ను పరామర్శించారు. ఆరోగ్య స్థితి గతులను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

పత్తి రైతుల రాస్తారోకో

భైంసా, నవంబర్ 11 : భైంసాలోని జాతీయ రహదారి-61పై రైతులు రాస్తారోకో చేపట్టారు. రాష్ట్రమంతా సీసీఐ అధికారులు కొనుగోళ్లను నిలిపి వేశారు. ఇందులో భాగంగానే భైంసాలో కూడా నిలిచిపోవడంతో రైతులు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొనుగోళ్లను నిలిపివేస్తున్న విషయాన్ని ముందే సమాచారం అందిస్తే.. పత్తిని జిన్నింగ్ మిల్లులకు తీసుకొచ్చే వాళ్లమే కాదని మండిపడ్డారు. పత్తి తీసుకొచ్చిన వాహనాలకు కిరాయి భారం అవుతుందని, వెంటనే కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు మార్కెట్ అధికారులను పిలిపించి మాట్లాడారు. మార్కెటింగ్ డీఎం శ్రీనివాస్ రైతులకు నచ్చజెప్పి జిన్నింగ్ మిల్లు వ్యాపారులతో మాట్లాడడంతో కొనుగోళ్ల యథావిధిగా కొనసాగాయి.

భైంసాలోని జాతీయ రహదారి-61పై ధర్నా చేస్తున్న రైతులు

అఖిల పక్ష రైతు సంఘం నాయకుల ధర్నా

ఎదులాపురం, నవంబర్ 11 : పత్తి రైతులకు కనీస మద్దతు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని అఖిల పక్షం రైతు సంఘం అధ్యక్షుడు బండి దత్తాత్రి అన్నారు. తేమ మినహాయింపుతో పత్